# గొర్రెల, మేకల పెంపకం దార్లను ఆదుకోండి సమస్యల్ని పరిష్కరించండి.

**CPM**

**సోదరీ సోదరులారా!**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమానికి, జీవాల అభివృద్ధికి ఫెడరేషన్‌కు ఎటువంటి నిధుల కేటాయించకపోవడం చాలా బాదాకరం. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో రూ.5లక్షల కుటుంబాల వారు గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. వారు స్వయం ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వానికి ఆదాయానికి చేకూర్చుతున్నారు. లాభసాటిగా లేని వ్యవసాయాన్ని వదిలి ఈ వృత్తిలోకి గ్రామీణ ప్రాంతంలో గణనీయంగా మళ్ళుతున్నారు. వీరంతా బడుగు బలహీనవర్గాలకు చెందినవారు.

**సమాజానికి సేవచేసే వారిని విస్మరిస్తారా!**

రాష్ట్ర స్థూలదాయంలో పశు సంవర్థక శాఖ వాటా 6%. ఇందులో గొర్రెలు, మేకలు పెంపకం దారుల వాటా 2% వుంది. జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిదులు కేటాయించాలన్నారు. లేదా రాష్ట్ర స్థూలాదాయంతో పెంపకందార్ల వాటాని దృష్టిలో పెట్టుకోనైనా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు.. పారిశ్రామిక వేత్తలకు వేలాది కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మాంసం, పాలు తదితర ఉత్పత్తులు ఉత్పత్తి చేసి సమాజాభివృద్ధికి దోహదపడుతున్న గొర్రెల, మేకల పశు పెంపకందార్లకు బడ్జెట్‌లో సముచితమైన నిధుల కేటాయించకపోవడం న్యాయమా? ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికిది నిదర్శనం. ప్రభుత్వం జీవక్రాంతి, ఆర్.కె.వి.వై పథకాలను పూర్తిగా మూలనపెట్టింది. భీమాకు బడ్జెట్‌లో కేటాయింపు లేవు. నాబార్డు ద్వారా అందే కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేయడానికి బ్యాంకులు సుముఖంగా లేవు. ఎన్.సి.డి.సి ద్వారా రావాల్సిన రూ. 4.30కోట్లు ఇంతవరకు రానేలేదు. నాబార్డు సబ్సిడీ రానేలేదు. ప్రభుత్వం మాత్రం మాటలతో కాలయాపన చేస్తుంది. ఈ నేపథ్యంలో పెంపకందార్ల సంక్షేమానికి బడ్జెట్‌లో వృత్తిదారుల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని సిపియం డిమాండ్ చేస్తుంది. పెంపకందార్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆగష్టు 7,8,9 తేదీల్లో ప్రచార ఆందోళన నిర్వహించాలని 14వ తేదీన ధర్నాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**డిమాండ్స్:**

(1) ఎన్.సి.డి.సి. రుణాలను 13 జిల్లాలకు కేటాయించాలి. 7% వడ్డీకి రుణాలివ్వాలి.

(2) నాబార్డు రుణాలను (20+1) యూనిట్‌కు 2లక్షలకు పెంచాలి. 40% సబ్సిడీ ఇవ్వాలి.

(4) గొర్రెల కాపరులకు 55సం॥లు పూర్తి అయిన వారికి వృద్ధాప్య ఫించన్ మంజూరు చేయాలి.

(5) గొర్రెలు, మేకలకు గాలికంటు వ్యాధి, నీలినాలుక వ్యాధి, టీ కాలను మరియు నాణ్యత గల్గిన ఇతర మందులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేయాలి.

(6) జీవక్రాంతి ఆర్.కె.వి.వై పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు జరపాలి.

(7) జె.ఎల్.జి గ్రూపులకు రుణాలను ఇవ్వాలని ఒక్కొక్క గ్రూపునకు రూ. 5లక్షలు రుణం ఇవ్వాలి.

(8) పశు వైద్యశాలల్లో ఖాళీగా వున్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.

(9) గొర్రెలు మేకలకు నట్టల మందులను సంవత్సరానికి 4సార్లు తాపించాలి.

(10) ప్రతి సంవత్సరం వైద్యం కోరకు మేకకు రూ.20/-, గొర్రెకు రూ.50/లు చొప్పున బడ్జెట్ కేటాయింపు జరగాలి.

అభివందనములతో...

తేది : 15.07.2014

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)**

**ఆంధ్రప్రదేశ్ కమిటీ**